"అట్టావా ( కెనడా) ఆంధ్రవాహిని 1988 శ్రీరామనవమి కథా నికల పోటీ"లో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ



# కిరుచెప్పులు

— కంచుమర్తి వెంకటేశ్వరరావు

దేశానికి గ్రామం వెన్నుపూస అయితే ఆ గ్రామానికే మణిపూస లాంటివారు రామచంద్రంగారు.

స్వాతంత్ర్యం రాకముందు పదిగడపలతో ఆ ఊరు పుడితే అప్పటికే తాతల ఆస్తి సంక్రమించి పాతికేళ్ళ వయసుకే మహారాజయ్యారు. పది గడపల లో పెద్దగడప అతనిది.

ఆ గడప దినదినాభివృద్ధి చెందుతూ పూరిగుడిసెల మధ్య పెద్ద లోగిలి అయింది.

చిన్న గుడిసె పెద్దదయింది. చుట్టూ మరికొన్ని గుడిసెలు వెలిశాయి. రామచంద్రంగారి లోగిలి మరింత పెద్ద దయింది. ఆ చుట్టుపక్కల గ్రామాలలో లేనంత భవంతి అయింది.

ఇంటి చుట్టూ గుడిసెలు పెరిగాయంటే అదంతా రామచంద్రంగారి చలవే. వాళ్ళంతా అతని వెంట తిరిగేవాళ్ళు. ఎవరికీ తిండి, బట్టా కరువు చేయలేదు. ప్రభుత్వం పేదలకు పట్టా భూములిస్తే వాటిని సాగు చేసుకునేందుకు వారికి రామచంద్రంగారు ధన సహాయం చేశారు. కరెంటు తెప్పించారు. పంపుసెట్లు ఇప్పించారు. అందరినీ అన్ని రకాలుగా ఆదుకుంటున్న అతనంటే గౌరవం, ప్రేమ, అభిమానం ఆ గ్రామంలో.

ఊరు పెద్దదయింది.

వంద గడపలున్నప్పుడు ఎలిమెంటరీ స్కూలు, వెయ్యి గడపలయినప్పుడు హైస్కూలు తెప్పించారు రామచంద్రంగారు. రాజకీయం అంటే ఆ ఊర్లో ఒక్క రామచంద్రంగారికే తెలుసు. ఎందుకంటే పేపరు ఒక్క ఆ ఇంటికే వచ్చేది. రోజులు మారే కొద్దీ అందరికీ తెలిసేలా ఆయనే ఆ ఊర్లో గ్రంథాలయం ఏర్పాటు చేశారు.




అమలాపురంలో త్రివేణి సంస్థ ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల జరిగినప్పుడు కుమారి దాలివర్తి ఉమామహేశ్వరి 'అభిజ్ఞాన శాకుంతలం' సంస్కృత హరికథా గానం చేస్తున్న దృశ్యం

రామచంద్రంగారంటే ఎంత గౌరవమో అంత భయం కూడాను. అతను నడుస్తుంటే చెప్పులు కిర్రు కిర్రుమని శబ్దం చేసేవి. ఆ కిర్రు కిర్రులు కొంత దూరం వరకూ వినిపించేవి. అతని రాకను తెలియజేసే ఆ శబ్దం వినబడగానే అందరూ దారి తప్పుకునేవారు. అతను ఎదురైతే వినయంగా నమస్కరించేవారు.

ఆ చెప్పుల కిర్రుకిర్రులు వినసొంపుగా వుండేవి రంగబాబుకు. రంగబాబు రామచంద్రంగారి పాలేరు. పేరుకు పాలేరు అయినా ఇంటి వ్యవహారాలన్నీ రంగబాబే చూసేవాడు. మంచి నమ్మకస్తుడు. ఇంటికి, పొలాలకు ఏం కావాలన్నా పట్నం వెళ్ళి తీసుకువచ్చేవాడు. రామచంద్రంగారి ఇద్దరబ్బాయిలు, అమ్మాయి పట్నంలోనే చదివి అక్కడే ఉద్యోగాలు, పెళ్ళిళ్ళు చేసుకుని సెటి లయ్యారు. వారానికొకసారి వచ్చి చూసి వెడతారు. కబురయినా, వస్తువులయినా రంగబాబే తీసుకు వెళ్ళేవాడు.

ఉదయం, సాయంత్రం రామచంద్రంగారు బయటకు వెళ్ళే ముందు గుమ్మం దగ్గర నిలబడి చెప్పులు అతని పాదాల దగ్గర వుంచడం, చేతి కర్ర ఇవ్వడం రంగబాబు దినచర్యలో ఓ భాగం. బాబుగారి చెప్పుల కిర్రు శబ్దాన్ని తన్మయంగా వినేవాడు. వాటిని వింతగా చూసేవాడు. ఆ చెప్పులు వేసుకుని బాబుగారు నడుస్తుంటే ఎంత ఠీవి అనుకునేవాడు. ఇంటికి రాగానే వాటిని శుభ్రం చేసి యథాస్థానంలో వుంచేవాడు.

పంచాయతీలో రామచంద్రంగారి మాటకు ఎవరూ ఎదురుచెప్పరు. అతను చెప్పింది అమలుచేయవలసిందే. అలాగని అతను ఎవరిపట్లా నిర్దయగా, రాక్షసంగా ప్రవర్తించలేదు.

రామచంద్రంగారు మంచివారు. దానశీలి అనుకునేవారు. ఆ ఊరిలో పండుగగాని, పెళ్ళిగాని అతని చేతుల మీదుగా జరగవలసిందే. ఏ ఇంట్లో ఏ కార్యమైనా ముందు అతనికి చెబుతారు. చెప్పాలని అతను శాసించలేదు, కానీ ఆ గౌరవం అతనికి ఇచ్చేవారు. అతని నుంచి ఎక్కువ మొత్తంలో కానుకలు అందుకునేవాళ్ళు.

ఆ ఊరు తన సొంత ఇల్లన్నట్టుగా అహర్నిశలూ కృషిచేశారు. అందుకే అప్పటి నుంచి ప్రెసిడెంట్ అతనే. పదవి కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అందరూ ముక్తకంఠంతో అనేవారు మా ప్రెసిడెంట్ తమరేనని. రాజకీయంగా అతను పలుకుబడి గలవారు. అసెంబ్లీకి, పార్లమెంట్‌కు పోటీ చేయమని ఎవరైనా అంటే చిరునవ్వుతో తను జీవిత చివరి ఘడియల వరకు ఈ ఊరుకు కృషిచేస్తేనే తృప్తి అనేవారు. అందుకే అతనంటే గౌరవం.


రోజులు మారుతున్నాయి.
ఊరు మారుతోంది.
మనుష్యులు మారుతున్నారు ...
మనసుల్లో మార్పు వచ్చింది ...

## బి.ఎన్. భాషితాలు

వాస్తుశిల్పి: బి.ఎన్.రెడ్డి

### మనస్సు

దుఃఖానికి కారణం మనస్సు
సంతోషానికి కారణం మనస్సు
మోక్షబంధములకు కారణం మనస్సు
మనస్సు విషయాసక్తం కావడమే బంధం







### ఒక్కొక్క మెట్టు

వంద మైళ్ళ ప్రయాణమైనా
ఒక అడుగుతో ప్రారంభించినట్లే
జీవితంలో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ
మారు మెట్లెక్కి నీ ఆశాసౌధం చేరుకో—

### జోడు విలువ

బావి ఎండిపోయిన తర్వాత
నీళ్ళ విలువ తెలుస్తుంది
తోడు పోయిన తర్వాత
జోడు విలువ తెలుస్తుంది!






'పెట్టుబడీదార్లు నశించాలి'

''భూస్వాముల అధికార జులుం తగ్గాలి''.

నినాదాలు ఇచ్చేంత ధైర్యంగల యువకులు తయారయ్యారు. యువకులకు తెలిసింది ఒక్కటే ... తమ ఊహ తెలిసినప్పటి నుంచి ప్రెసిడెంట్ రామచంద్రం గారేనని, అతనే మకుటంలేని మహారాజని. కానీ, అతని మంచితనం, ఊరుకు చేసిన సేవ ఏ కొద్దిమంది యువకులకో తెలిసినా మారుతున్న రాజకీయాలతో రాటుదేలుతున్న కొందరు ఆ యువతలోని వేడిని రెచ్చగొడుతున్నారు. వారిని తమ స్వార్థానికి ఉపయోగించుకుంటున్నారు.

ఏది మంచో, ఏది చెడో తెలుసుకోడానికి, ఆలోచించడానికి కాస్తంతైనా టైము కేటాయించని యువ రక్తం అది. మంచి ప్రక్కనే చెడు వుంటుంది. చెడు ఎప్పుడూ మంచిని వంచించడానికే ప్రయత్నిస్తుంది.

ఆ ప్రయత్నానికి నాంది పలికినవాడు భుజంగం. రామచంద్రంగారిని పదవి నుంచి తొలగించి తాను ఆ గౌరవం సంపాదించాలనే సమయం కోసం ఎదురు చూస్తున్నాడు. పదిహేను సంవత్సరాల క్రితం ఆ ఊరు వచ్చి వ్యవసాయం, వ్యాపారం చేసి డబ్బు సంపాదించి మరో మోతుబరయ్యాడు. రాజకీయం తెలిసిన భుజంగం రామచంద్రంగారికి ప్రతీ విషయంలోనూ ప్రత్యర్థిగా తయారయ్యాడు.

ఎప్పటికప్పుడు ఎత్తులు వేయడం ప్రారంభించాడు. అయితే ప్రతి ఒక్కరిలో రామచంద్రంగారి మంచితనం ముద్రవేసి వుండడంతో భుజంగం పన్నాగాలు సాగేవి కావు. రామచంద్రంగారు బతికుండగా తను ఈ విషయంలో గెలుపు సాధించడమనేది జరిగే పని కాదని తెలుసుకున్నాడు.

రాజకీయ ఉచ్చులు బిగించడం మొదలుపెట్టాడు.

ఇంతలో పంచాయతీ ప్రెసిడెంట్ ఎన్నికలు జరగాలని ప్రభుత్వం ఆదేశించడంతో భుజంగం మరింత బిజీ అయ్యాడు ... డబ్బు వెదజల్లి పందిమాగదులను సంపాదించాడు.

'రామచంద్రంగారే ప్రెసిడెంట్. మా ఊరుకు మరిక ఎన్నికలు అవసరం లేదు' అని పెద్దలు కొందరు తీర్మానించారు. మరి కొందరు ఎన్నికలు అవసరమని పట్టుపట్టారు.

నామినేషన్లు వేసే సమయం దగ్గరయ్యే కొద్దీ భుజంగం మనుష్యులు హడావిడి మొదలు పెట్టారు.

రామచంద్రంగారు మౌనంగా వుండిపోయారు.

భోజనం అయింతర్వాత ఆ రాత్రి రామచంద్రంగారు వరండాలో కూర్చున్నారు. రంగబాబు [illegible] శుభ్రం చేసి కుర్చీ దగ్గర పెట్టేడు.



అమావాస్య చీకటి మరింత దట్టంగా వుంది.

ఆ చీకటిలో ఊరు ప్రశాంతంగా నిద్రలో వుంది.

*　　*　　*

తెల్లవారింది చీకటి తెరలను చీల్చుకుని వెలుగు వచ్చింది. వెలుగులోకి వచ్చి[illegible]ది అసలు సంగతి.

ఊరు చివర రోడ్డు ప్రక్కన గుర్తు తెలియని మనిషి రక్తపు మడుగులో గిలగిల కొట్టుకుంటున్నాడు. శరీరాన్ని నల్లదుప్పటి కప్పివుంది. కొన ఊపిరి వుందేమో దుప్పటి నెమ్మదిగా కదులుతుంది.

చూసిన ప్రజలు గుండెలు బాదుకున్నారు.

దగ్గరకు వెళ్ళిచూసే ధైర్యం ఎవరికీ లేదు.

వెలుగు మరింత ప్రకాశవంతమైంది.

ఆ పూర్తి వెలుగులో మరింత స్పష్టంగా కనిపించాయి ఆ మనిషి పాదాలు ... ఆ పాదాలకున్న చెప్పులను చూసి ఆశ్చర్యంతో కళ్ళప్పగించారు అందరూ.

అవి కిర్రు చెప్పులు ...

రామచంద్రంగారి చెప్పులు ...

'అయ్యబాబోయ్ ... బాబుగారిని చంపేశారు'

అని అరిచేరంతా ...

నిమిషాలలో ఊరు ఊరంతా తరలి వచ్చింది.

"ఎంత ఘోరం జరిగిపోయింది. రాత్రివేళ బాబుగారు షికారుకు నడవడం తెలుసుకుని ఎవరో శత్రువులు ఈ పని చేశారు" అని ఒకరు.

"అసలు బ్రతికున్నారో లేదో తెలియకుండా దుప్పటి కప్పేశారు దుర్మార్గులు" అని మరొకరు ...

"ఫరవాలేదు చూద్దాం. ఏ మాత్రం ప్రాణం వున్నా హాస్పిటలుకు తీసుకెళ్ళి బాబుగారిని రక్షించుకుందాం" అని ఒకతను దగ్గరకు వెళ్ళినవాడల్లా జనం మధ్యలోంచి 'ఆగండి' అనే అరుపునకు ఆగిపోయాడు. అందరూ తెల్లబోయి చూశారు. ఆశ్చర్యంతో గుడ్లప్పగించారు.

రామచంద్రంగారు గబగబ జనాన్ని త్రోసుకుంటూ వచ్చారు.

రామచంద్రంగారు బ్రతికే వున్నారు..మరి అతనెవరు?

'బాబుగారి కిర్రు చెప్పులు ...

రామచంద్రంగారు దుప్పటి తీశారు.

రక్తపు మడుగులో రంగబాబు ... రంగబాబు కాలికి కిర్రు చెప్పులు.

'రంగా ... ఎంతపని చేశావు' అన్నారు.

కొన ప్రాణంతో వున్న రంగబాబు రామచంద్రం గారికి చేతులెత్తి దండం పెట్టి, "బాబూ ... క్షమించండి ... మీ చెప్పుల మీద మోజుపడి మీరు పడుకున్న తర్వాత వేసుకుని ఇలా వచ్చాను. నాకు ఈ శిక్ష తగినదే" అని అతని చేతులలో కళ్ళు మూశాడు రంగబాబు.

రామచంద్రంగారి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

తనకు బదులు రంగబాబు బలి అయ్యాడు.

అందరినీ చూసి, "ఈ ఊరుతో నా పని అయిపోయింది. ఇక మీరే కాపాడుకోండి" అని రామచంద్రంగారు రంగబాబు దేహాన్ని రెండు చేతుల మీదుగా వేసుకుని అక్కడ నుంచి కదిలేరు.



ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాదికి నిర్వహించిన మినీ కథల పోటీలో

## సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథలు

1. దేముడు కొడతాడు - బోడపాటి రమేష్, ఏలూరు.
2. చిల్లర - కె. రాజయ్య, చెరుకూరు.
3. ఆ తోటకు వసంతం రాదు - పైడిపాల, అమలాపురం.
4. కుక్కలు - దేవరకొండ గంగాధర రామారావు, కల్మల్ చెరువు.
5. తమసోమా - పరేష్, ఎన్. దోషి, తణుకు.
6. వింత మార్పు - గిడుగు రాజేశ్వరరావు, హైదరాబాద్.
7. డియర్ - ఇందూ రమణ, సింహాచలం.
8. ప్రతిపక్షం - కొంపెల్ల విశ్వం, మద్రాసు.
9. మనస్వి - ఎం. సత్యకళ, విశాఖపట్నం.
10. దొంగలు - పి. పాపిరెడ్డి, రామగోపాలపురం.
11. రాయల్ వ్యూ - జగన్నాయకి, నిడదవోలు.
12. కాకి- కోకిల - అంగర వెంకట శివప్రసాదరావు, విశాఖపట్నం.
13. ఈ కాలం నాతి - ఎం. సోమశేఖరాచార్యులు, విజయనగరం.
14. విలువలు- వారణాసి నాగలక్ష్మి, బెంగుళూరు.
15. అమ్మా నేను స్కూలు కెళ్ళనే - ఎం. నిర్మల, నెల్లూరు.
16. ప్రతిఫలం - కె.వి.వి. సత్యనారాయణ, కోరుకొండ.
17. నైట్ డ్యూటీ - డాక్టర్ వి. చంద్రశేఖర్, గుంటూరు.
18. చెతన గురువులు- రతన్‌బాబు, కోలంక.
19. జాతి నిర్మాతలు: క్రొవ్విడి నాగశమంతకమణి, అమలాపురం.
20. అనగనగ ఒక వూరు: పరాణిత్, పులివెందుల.
21. అసంకల్పితం - కె. కోదండరామయ్య, హైదరాబాద్.
22. ఆదర్శానికి ఆవలవైపు - సోమయాజుల సోదరులు, విజయనగరం.
23. నూతిలోని కప్ప- శేషశాయి, కడప.
24. బలి - విశ్వనాధ గణపతిరావు, విశాఖ.
25. బలగం - డాక్టర్ పి.వి. రమణ, బయ్యారం.
26. నన్ను మన్నించు నాన్నా - పి.వి.బి. శ్రీరామమూర్తి, పార్వతీపురం.
27. తడి - జె. శ్యామల, హైదరాబాద్.
28. తల్లి మనసు - ఎం.వి.వి.ఎస్. గిరమ్మ, గుండ్లపల్లి.
29. రాయల్ హవుస్ - జగన్నాయకి, నిడదవోలు.
30. వంశ - కొండపల్లి కోటేశ్వరమ్మ, విజయవాడ.
31. ధర్మ కోపమే కాని - కె. గోదావరిశర్మ, కాకినాడ.
32. కొత్త శత్రువు - ఎ. వెంకట సీతారామమూర్తి, విశాఖ.
33. మదరమ్మ - డాక్టర్ యశస్వి, విశాఖ.
34. కాన్వెంట్ కల్చర్ - దువ్వూరి రాజారెడ్డి, మనుబోలు.
35. వరి - తిరుమలశ్రీ, భువనేశ్వర్.

* ఈ కథల ప్రచురణ, వీలు వెంట క్రమంగా జరుగుతుంది.

\- ఎడిటర్